


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 18 సంచిక : 12 | 26-02-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో

# శంతన్ భేటీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు.**

ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.



## విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహ రించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీ సులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం,

వార్త 2లో

## గతం కన్నా దృఢంగా అమెరికా

# ఆర్థిక వృద్ధి

- దేశాన్ని మరింత దృఢంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా స్థాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
- ఇరాన్ అణు కార్యక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్‌లో ట్రంప్ సుదీరఘ ప్రసంగం

వివరాలు 2లో..



అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుం దన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు.


## స్పీకర్ కోర్టులో మరో

# ఇద్దరి భవితవ్యం

- కడియం, దానంలపై తుది విచారణ
- 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం

2 లో..

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు.





## ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి హాజరవుతున్న అంబానీ కుటుంబం

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం.

వార్త 2లో

## ఇజ్రాయిల్ పర్యటనకు

# బయలుదేరిన ప్రధాని



2 లో..

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు.

## జీనుగురాలలో పల్లె ప్రకృతి

# వనంలో 200 చెట్ల నరికివేత

కాంగ్రెస్ కబంధ హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన ప్లలె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్దాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు.



వార్త 2లో




## ఆస్పత్రి నుంచి శరద్ పవార్ డిశ్చార్జ్

ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఎన్‌సిపి నేత శరద్‌పవార్ పూనెలోని రూబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. డీహైడ్రేషన్‌కు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు ఆదివారం ఈ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు.

వార్త 2లో

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.



వార్త 2లో



2 లో..

## యూ ట్యూబర్ కోమలి ఆత్మహత్య

# గతం కన్నా ధృఢంగా అమెరికా ఆర్థిక వృద్ధి

### దేశాన్ని మరింత ధృడంగా నిర్మించడమే లక్ష్యం
### సాదాసీదా స్థాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
### పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
### ఇరాన్ అణు కార్యక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
### తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
### స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీరఘ ప్రసంగం

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా గతంలో కన్నా ధృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే జాతీయ పునరుజ్జీవం, ఆర్థిక వృద్ధితోపాటు ప్రపంచ ప్రభావంపై దృష్టి సారించినట్లు డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ప్రపంచ స్థాయిలో అమెరికా మెరుగుపడిందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వరకు అమెరికా సాదాసీదాగా ఉండేదని.. కానీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం.. ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను పురుషుల హాకీ ఒలింపిక్స్ విజేత కానర్ హెల్లెబ్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత తొమ్మిది మాసాల్లో అమెరికాలోకి ప్రవేశించిన అక్రమ వలసదారులు శాతం సున్నాకు చేరిందని పేర్కొన్నారు. 2028లో ఒలింపిక్స్‌కు



అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పౌరుల సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యమన్నారు. బిగ్ బ్యూటిపుల్ బిల్‌తో అమెరికన్లకు ఉపశమనం కలిగిందన్నారు. అలాగే సరిహద్దు భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిరోధించామని ట్రంప్ చెప్పారు. దేశంలోని ఆర్థిక అంశాల ను సైతం ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. గ్యాస్ ధరలు తగ్గించామని.. ఆ తర్వాత అంటే.. మూడు నెలల్లో యూఎస్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుందన్నారు. తమ కొత్త స్నేహితుడు, భాగస్వామి అయిన వెనిజులా నుంచి 80మిలియన్ బ్యారెళ్ల చమురును తీసుకున్నామని ఆయన వివరించారు. ఇదంతా ఆ దేశ నాయకుడు నికోలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసిన నాటినుంచి నేటివరకు ఇది చోటు చేసుకుందన్నారు. దాంతో ఆమెరికా చమురు ఉత్పత్తి రోజుకు 60 వేల బ్యారెళ్ల మేర పెరిగిందని సోదాహరణగా విపులీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రతిజ్ఞ.. డ్రిల్, బేబీ, డ్రిల్‌ను ట్రంప్ ఉటంకించారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీనిపై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్పైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న అమెరికా బేస్‌లను కూడా టా÷–గ్గ్÷ట్ చేసే రేంజ్ ఇరాన్‌కు ఉందన్నారు. ఇక అమెరికా భూభాగానికి చేరుకునే స్థాయికి తగ్గ క్షిపణులను కూడా ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిడిల్ ఈస్ట్‌పై ట్రంప్ ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల.. ఇరాన్‌తో యుద్ధానికి ఆ దేశం సిద్ధం అవుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాము ఇచ్చిన డిమాండ్లను ఒకవేళ ఇరాన్ అంగీకరించకపోతే, అప్పుడు ట్రంప్ అనుకున్నంత పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడి చేశామని, ఆ దాడి వల్ల ఆ దేశ న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్ స్తంభించినట్లు ట్రంప్ చెప్పారు. న్యూక్లియర్ వెపన్ అంశంలో ఇరాన్ ఇంకా ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అణ్వాయుధాలను తయారు చేయమన్న వ్యాఖ్యలు ఇంకా ఇరాన్ నుంచి రావడం లేదన్నారు.

## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

### కడియం, దానంలపై తుది విచారణ
### 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

### రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు

### విషెష్ చెబుతూ మోడీ లేఖ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరుకానున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శు భాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచించారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

### హాజరవుతున్న అంబానీ కుటుంబం

**ఉదయ్‌పూర్, అక్షరకలం ప్రతినిధి**

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్‌కు చేరుకోవడంతో జోరుగా చర్చ మొదలైంది. ఆయనతో పాటు నీతా అంబానీ, కోకిలాబెన్ అంబానీ, ఆకాశ్ అంబానీ, శ్లోకా అంబానీ కూడా వచ్చినట్లు ప్రచారం సాగింది. దీంతో అంబానీ కుటుంబం విరోష్ వెడ్డింగ్‌కు హాజరవుతున్నారన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్ సందర్శనకు ఈ వివాహంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైంది. ఉదయ్‌పూర్ సమీపంలోని నాథ్‌ద్వారాలో ఉన్న శ్రీనాథ్ జీ ఆలయంలో దర్శనం కోసం అంబానీ కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆలయం వద్ద తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు వాటిని విరోష్ వెడ్డింగ్‌కి అటాచ్ చేశారు. అయితే ఇది కేవలం యాదృచ్ఛికమేనని, పెళ్లికి సంబంధం లేదని సమాచారం. ఈ సెలబ్రిటీ వివాహం పూర్తిగా ప్రైవేట్ వేడుకగా జరుగుతోంది. ఇప్పటికే ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో కనిపించిన వారిలో దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, నటి ఆషికా రంగనాథ్, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తదితరులు ఉన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశమున్నట్లు టాక్ వినిపిస్తోంది.వివాహ విందు పూర్తిగా దక్షిణాది శైలిలో ఉండబోతోందని సమాచారం. అతిథులకు అరిటాకుల్లో భోజనం వడ్డించనున్నారు. ప్రత్యేకంగా కొబ్బరి నీళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి సరదా క్రీడలతో సందడి చేశారు. ఫిబ్రవరి 26, 2026న ప్రధాన వివాహం జరగనుండగా, సినీ పరిశ్రమ స్నేహితుల కోసం మార్చి 4న ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి, అంబానీలు ఉదయ్‌పూర్‌లో ఉన్నారన్న విషయం నిజమే అయినప్పటికీ, అది విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న పెళ్లితో సంబంధం లేదని సమాచారం.



## ఆస్పత్రి నుంచి శరద్ పవార్ డిశ్చార్జ

**ముంబయి, అక్షరకలం ప్రతినిధి**

ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఎన్‌సిపి నేత శరద్‌పవార్ పూనెలోని రూబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. డీహైడ్రేషన్‌కు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు ఆదివారం ఈ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం శరద్‌పవార్ బాగానే ఉన్నారు. అందుకే ఆయనను డిశ్చార్జ్ చేశాం. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించాం అని రూబీ హాల్ ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్, ఛైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ అయిన డాక్టర్ పర్వేజ్ గ్రాంట్ అన్నారు. ÷ూగా, శరద్‌పవార్ ఈ నెల్లోనే ఫిబ్రవరి 9న ఛాతి ఇన్ఫెక్షన్ వల్ల ఇదే ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఆరోగ్యం మెరుగుపడగానే ఆయన ఫిబ్రవరి 14న డిశ్చార్జ్ అయ్యారు.

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

### ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానాలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ చిత్రపురి కాలనీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె ఇలా బలవన్మరణానికి పాల్పడినట్టు తెలుస్తోంది. నగరంలోని ఓ ప్రముఖ కాలేజ్‌లో బీఎస్సీ చదువుతున్న కోమలి.. చిత్రపురి కాలనీలో తన బంధువుల ఇంట్లో ఉంటోంది. విశాఖపట్నానికి చెందిన కోమలి.. తక్కువ కాలంలో యూట్యూబర్‌గా మంచి పేరు సంపాదించుకుంది. కోమలి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తిని ప్రేమించింది. ఏడాది క్రితం ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో బ్రేకప్ అయ్యింది. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం కోమలి ఆత్మహత్యకు యత్నించగా.. బంధువులు కాపాడారు. ఈ మధ్య మరోసారి ఆ యువకుడితో గొడవ జరిగినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఆమె.. సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుంది. ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్ల నరికివేత

### ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమైన చర్య అన్న కెటిఆర్

హైదరాబాద్,

కాంగ్రెస్ కబంద హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన ప్లలె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్దాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. పదేళ్లపాటు ఆహ్లాద వాతావరణంలో కళకళలాడిన ప్లలెలను అన్నిరకాలుగా ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నిజస్వరూపం రోజుకో రూపంలో బయటపడుతోందని తెలిపారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లను పేల్చివేస్తున్నారని.. చెరువులను చెరబట్టారని.. వ్యవసాయాన్ని కుప్పకూల్చారని.. కులవృత్తులను కాలరాశారని పేర్కొన్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా అడ్డంగా నరికేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'పల్లె కన్నీరు పెడుతుందో' అని మరోసారి పాడుకునే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలోని ప్రతి గ్రామం తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా



కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ÷ూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం:

రూ. 10 లక్షల నగదు, 3 తులాల బంగారం ఆహుతి




అక్షరకలం దేవరకొండ

మండల పరిధిలోని గానియాపల్లి గ్రామంలో బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ పూరి గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో బాధితులకు సంబంధించిన రూ. 10 లక్షల నగదుతో పాటు మూడు తులాల బంగారు ఆభరణాలు కాలి బూడిదయ్యాయి. ఘటన వివరాల్లోకి వెళ్తే..గానియాపల్లి గ్రామానికి చెందిన అలేటి బిక్షం, ఆయన భార్య మాధవి పాత ఇనుప సామాను కొనుగోలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వారు తమకు ఉన్న ఒక ప్లాట్‌ను విక్రయించగా, దానికి సంబంధించిన రూ. 10 లక్షల నగదును ఇంట్లోనే భద్రపరిచారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు గుడిసె అంతటా వ్యాపించాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ అగ్నిప్రమాదంలో ఇంట్లో ఉన్న నగదుతో పాటు 3 తులాల బంగారం, నిత్యావసర వస్తువులు, బట్టలు పూర్తిగా కాలిపోయాయి.

**కన్నీరుమున్నీరవుతున్న బాధితులు:**

జీవిత కాలం కష్టపడి, ప్లాట్ అమ్మగా వచ్చిన సొమ్ము కళ్లముందే బూడిదవ్వడంతో బాధితులు అలేటి బిక్షం, మాధవి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

# డ్రగ్స్ నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తుపదార్థాలు అమ్మకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

డ్రగ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన “మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ” సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను వినియోగించి జీవితం పాడు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, తల్లిదండ్రులు, టీచర్ల సమావేశంలో అవగాహన కల్పించాలని, పాఠశాలలు, హాస్టళ్ల బయట షాపులలో మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, ఈ విషయంలో సరైన విధంగా కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల హాస్టల్ అధికారులు వారి పరిధిలోని అన్ని పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టులు ఉన్నప్పటికీ నెట్ వర్క్ ఫెసిలిటీని పెంచుకొని జిల్లాలో గంజా వంటివి ఉత్పత్తి, రవాణా లేకుండా చేయాలని, ఈ అంశంపై పెద్ద ఎత్తున




ప్రచారం కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో మాదకద్రవ్యాల డి- అడిక్షన్ సెంటర్ ను 15 రోజుల్లో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నశా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్రమాలు పెంచాలని, ఎన్జీవోల సహకారంతో మత్తుమందులు తీసుకునే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, మున్సిపాలిటీలలో డిజిటల్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయం ,సహకారంతో విద్యార్థులు, పాఠశాలలు, విద్యాసంస్థల పరిసరాలపై గట్టి నిఘా ఉంచి డ్రగ్స్ మహమ్మారిని జిల్లా నుండి తరిమికొట్టాలని, మానస పోర్టల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా దాడులు నిర్వహించడమే కాకుండా, మత్తుపదార్థాలు వినియోగించే వారికి కౌన్సిలింగ్ చేయడం, కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 2024లో 400 మందికి,2025లో 450 మందికి కౌన్సిలింగ్ నిర్వహించామని, చిట్యాల లో ఉన్న డ్రగ్ డి- ఎడిక్షన్ సెంటర్ సరిపోనందున జిల్లా కేంద్రంలో మరో డ్రగ్ డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజా సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు వచ్చేవని,ఇటీవల అవి కూడా తగ్గిపోయాయని తెలిపారు. విద్యాశాఖ తరపున అన్ని పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఈ-సిగరెట్స్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,వీటిపై పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాల్లో ఈ- సిగరెట్స్ పై చర్చించాలని తెలిపారు. కొన్ని మందుల దుకాణాలలో మత్తుమందుల ట్యాబ్లెట్స్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ,ఈ విషయం తమ దృష్టికి తీసుకువస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ శాఖల అధికారులు, ఎక్సైజ్ ,మెడికల్ అండ్ హెల్త్, జిల్లా సంక్షేమ, విద్య, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలి

**సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్**

**వికలాంగుల పెన్షన్ ను ఆరు వేలకు పెంచాలని కలెక్టరేట్ వద్ద ధర్నా**



యాదాద్రి భువనగిరి అక్షర కలం

వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురుపంగా ప్రకాష్ ,వనం ఉపేందర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ ను ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు పెన్షన్ గురించి ఆలోచన చేయకపోవడం విచారకరమని వారన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ను అమలు చేసి వికలాంగులకు సంక్షేమ పథకాలకు రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని, గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని యధావిధిగా ఉంచాలని విబి జి రామ్ జీ స్కీమును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వికలాంగులకు అందిస్తున్న సహాయ పరికరాల యందు నోటరీ అఫిడవిట్ ను రద్దు చేయించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, జిల్లా నాయకులు కీసర వెంకటరెడ్డి, గొడుగు దాసు, నాగు నరసింహ, పున్న శ్రీధర్, శివగల రాములు, ఏషాల గోపి, పర్వతం సాలమ్మ, గర్దాసు సత్తయ్య, యాట చందు, హరిబాబు, మంచాల జనార్ధన పాల్గొన్నారు.

# ఏసీబీ తనిఖీలలో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (అక్షర కలం)



ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణి ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల గురించి సమాచారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని, ఆ తనీఖీలలో పట్టుబడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే. అలీవేణి ను సస్పెండ్ చేస్తున్నామని, మండల వ్యవసాయ అధికారి పై క్రమశిక్షణ చర్యలు విచారణ ముగిసే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ..

**313మంది విద్యార్థులకు గాను 304మంది హాజరు 9 మంది విద్యార్థులు గైర్హాజరు..**

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ :--**



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమై 12 గంటల వరకు కొనసాగింది. జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 313 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 304 మంది విద్యార్థులు మాత్రమే హాజరుకాగా,9మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా ఉండకుండా పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేవిధంగా ఏర్పాట్లు చేశారు అధికారులు.

# బ్రెజిల్ లో లిథియం మైనింగ్ లో భాగస్వామ్యానికి సింగరేణికి ఆహ్వానం

**సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కలిసిన సిబిఎల్ కంపెనీ ప్రతినిధులు**


అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:




బ్రెజిల్ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీ కంపాన్హియా బ్రసిలీరా డి లిటియో (సిబిఎల్) తాము చేపట్టిన లిథియం మైనింగ్ లో సింగరేణి సంస్థ భాగస్వామిగా చేరాలని కోరుతూ సిబిఎల్ సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కలిసి, వివరాలను తెలియజేసింది. ఈ సమావేశంలో సిబిఎల్ బోర్డు డైరెక్టర్ డేనియల్ లెమే, సిబిఎల్ సీఈవో వినీసియస్ అల్వారెంగా తమ కంపెనీ వివరాలను తెలియజేశారు. బ్రెజిల్ దేశంలో ఇప్పటికే తాము లిథియం మైనింగ్ చేపట్టామని, సింగరేణి సంస్థ కీలక ఖనిజాల పట్ల ఆసక్తితో ఉన్న నేపథ్యంలో తమ కంపెనీలో భాగస్వామిగా చేరినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు వివరించారు. తాము సింగరేణి తోపాటు దేశంలోని ప్రముఖ కంపెనీలను సైతం సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలో లిథియం కీలక ఖనిజానికి ఉన్న ప్రాధాన్యత, వ్యాపార కోణంలో ఉన్న లాభదాయకత గురించి వివరించారు. సింగరేణి సంస్థకు సంబంధించిన వివరాలను సింగరేణి ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, పర్సనల్, ఫైనాన్స్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు లు వివరించారు. బ్రెజిల్ దేశంలో కీలక ఖనిజ అవకాశాలను, లాభదాయకత తదితర అంశాలను తాము చర్చించి, నిర్ణయం తీసుకుంటామని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

**మందమర్రి, ఫిబ్రవరి 25 అక్షర కలం ప్రతినిధి:**



మండలంలో ఇంటిపన్ను వసూలు వేగవంతం చేసి, ఫిబ్రవరి 28 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని మండల పంచాయత్ అధికారి ఎం సత్యనారాయణ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని మామిడి గట్టు గ్రామపంచాయతీన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి పన్నులతో పాటు పెండింగ్లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను సంబంధిత దుకాణాల యజమాలతో మాట్లాడి, వెంటనే రెన్యువల్ చేయించాలన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాండ్ నుండి పెండింగ్ బిల్లులు వెంటనే పేమెంట్ పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులను సైతం వెంటనే దరఖాస్తుదారులు కోరినా సమాచారాన్ని అందజేసి, ఒక కాపీని మండల ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల లోపే అటెండెన్స్ ఇచ్చి, వెంటనే డిఎస్ఆర్ నమోదు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు లేకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నర్సరీల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ వహించి, జెర్మినేషన్ వంద శాతం ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి సంధ్యారాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు నిల్వలపై విచారణ జరిపించాలి

**మందమర్రి, ఫిబ్రవరి 25 అక్షర కలం ప్రతినిధి:**



సింగరేణిలో 2023 - 24, 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను బొగ్గు నిల్వలపై సమగ్ర విచారణ జరిపి, తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహరావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, కోల్ సెక్రెటరీ కి లేఖను పంపారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు నిల్వలు సంవత్సరానికి ఒక మిలియన్ టన్ను లోపు ఉండాలి కానీ 2024 - 25 సంవత్సరానికి గాను దాదాపు 6 మిలియన్ టన్నులు అధికంగా 7 మిలియన్ టన్నులు చూపించారని తెలిపారు. దీంతో కంపెనీకి అదనంగా రాని లాభాన్ని చూపించినట్లు అయిందన్నారు. అధికారుల తప్పుడు ధృవీకరణతో సింగరేణి డివిడెంట్లు, సెస్, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్, ఇతర టాక్స్ ల రూపంలో అధిక మొత్తంలో నష్టపోయిందని తెలిపారు. రాని లాభాలు చూపించి, ఉన్నతాధికారులు పబ్బం గడపడానికి చేసిన ప్రయత్నం ఇదని ఆరోపించారు. దీంతోపాటు బొగ్గు నిల్వల లోటు పూడ్చడం సింగరేణికి ఇబ్బందికరమని తెలిపారు.

# అక్రమ గుడుంబా తయారీ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

**నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో బుయ్యారం గ్రామంలో గుడుంబా స్థావరాలపై ప్రత్యేక దాడులు**




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:

అక్రమ గుడుంబా తయారీ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ, నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిపి సుమారు 40 మంది కలిసి బుయ్యారం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో 20 గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి, దాడులు నిర్వహించి, సుమారు 5000 లీటర్ల పులియబెట్టిన బెల్లం మిశ్రమం (గుడుంబా పానకం)ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ లు మాట్లాడుతూ, అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలు చట్ట విరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనవద్దని సూచించారు. గుడుంబా తయారీలో ఎవరైనా పాల్గొంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎక్సైజ్ సిఐ హరి, మంచిర్యాల డిటిఎఫ్ సిఐ సమ్మయ్య, చెన్నూరు ఎక్సైజ్ ఎస్ఐ రమణ, బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్ఐ శారద, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, ఫిబ్రవరి 25 అక్షర కలం ప్రతినిధి:**



పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎంకెవివై) 4.0 పథకం కింద మూడు నెలల షార్ట్ టైప్ కోర్స్ అయినా ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మార్చి రెండు నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్, మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ ఖాతా నెంబర్ తో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7013846573, 9154549697 నందు సంప్రదించాలని తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

**కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక**

**న్యూఢిల్లీ,**

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్- అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెత్తారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది ' అని ఆమె పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పొడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.



# నాగర్ కర్నూల్ హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ జరిపిన రజక సంఘం..

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం రజక సంఘం నుండి జరిపిన ర్యాలీలో నాగర కర్నూల్ ఉమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజక కులానికి (చాకలి) చెందిన కుటుంబం జాతరకు వెళ్లిన సందర్భంలో టికెట్ తీసుకోవాలని జాతరకు సంబంధించిన రెడ్డి కులానికి చెందిన యజమానులు కోరగా మేము రజక కులానికి చెందిన వారము ఊరికి సంబంధించిన విషయల లో, గుళ్ళల్లో జరిగే కార్యక్రమాలలో మంచి చెడుకు మా రజక కులస్తుల మే ముందు ఉంటాము కదా మా దగ్గర కూడా టికెట్ తీసుకుంటారా అని ప్రశ్నించిన విషయంలో వచ్చిన వాదనలో గొడవలు జరిగి రజక కుటుంబంలో వారిని కొడుతుండగా వారు రెండు నెలల పాపను యజమాని పాదాల వద్ద పాపను పడుకోపెట్టి మమ్మల్ని కొట్టకండి



అని గణేష్, మౌనిక, బ్రతిమిలాడుతుండగా ఆ దేవాలయ యజమాని చిన్నారిని కాలితో విసిరి కొట్టగా ఆ చిన్నారి హాస్పటల్లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగినది, మేము చాకలి వారమని తక్కువ కులం అని, మీరు రెడ్డి కులానికి చెందిన వారని, మమ్మల్ని చిన్నచూపు చూస్తూ మా కుటుంబాన్ని కొట్టి ఇబ్బంది పెడుతు మా పాప చావుకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబ సభ్యులు రోదన చూస్తుంటే చూసేవారికి కంటి నీరు ఆగడం లేదు , ఇంకా ఈ కులమతాలను రెచ్చగొడుతున్న వారి కుల దుహంకరణకు అంతం ఎప్పుడు, లోకాన్ని చూడవలసిన ఆ చిన్నారి తక్కువ కులంలో పుట్టడం నేరమా , ఇలాంటి కుల అహంకారానికి బలైన సంఘటనలు చాలా చోట్ల జరుగుతున్నాయి, వీటిని అంతం చేయాలంటే కొత్త చట్టాలు తీసుకువచ్చి కఠినంగా శిక్ష పడేలా చేయాలి , ఆ పసిపాప ని పొట్టన పెట్టుకున్న వారికి కఠిన శిక్ష పడాలని రజక సంఘం వారు నిర్వహించే ఈ ర్యాలీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను నుండి మద్దతు తెలుపుతూ, సూపర్ బజార్ నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకురాళ్లు సత్తెనపల్లి విజయలక్ష్మి, ధనలక్ష్మి, డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కరిష రత్నకుమారి, మైనార్టీ నాయకురాలు కైసర్ పాల్గొనడం జరిగినది

# దేవాలయంలో.కొలువు దీరిన దేవతామూర్తులు

భక్తులతో జనసముద్రంగా మారిన దేవాలయ ప్రాంగణం

అక్షర కలం/ ఖమ్మం రూరల్:

ఖమ్మం ఎదులాపురం నూతన మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి 13వ వార్డు ప్రాంతంలో నిర్మించిన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ మహోత్సవం కార్యక్రమం జరిగినది.వేలాదిగా తరలివచ్చిన భక్త ల మధ్య. వేద పండితుల మంత్రోచరణలతో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట. ఘనంగా నిర్వహించబడింది. ప్రధాన ఆలయంలోశ్రీ శ్రీశ్రీ..గోవిందమాంబ సమేత. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి. కొలువుదీరగా ఉప ఆ పాలయాలల్లో. శ్రీ గణపతి. శ్రీ షిరిడి సాయిబాబా.. శివాలయ ప్రాంగణంలో శివలింగం నందీశ్వరుని ప్రతిష్ట చేశారు. దేవతామూర్తులు భక్తులు కోరిన కోరికలు తీర్చి. భక్తుల నిత్య సేవలు అందుకునే విధంగా ఆలయాన్ని దినదిన అభివృద్ధి చిందే విధంగా భక్తులను కాపాడుకుంటూ నిత్య పూజలు అందుకోవాలని దేవాలయ కమిటీ వారు. ఆధ్యాత్మిక వాతావరణంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఉదయం పుణ్యాహవచనం, గణపతి హోమం, కలశస్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ప్రధాన



విగ్రహ ప్రతిష్ట.లను సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ట విశేష.శ్రద్ధతోనిర్వహించారు. ఈ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు సమిష్టి కృషితో. ఈ కార్యక్రమాన్ని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలను అందించి భక్తుల మన్ననలను పొందారు ఈ కార్యక్రమానికి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని. మహోత్సవం కార్యక్రమా విజయవంతంగా నిర్వహించగా, భక్తులు భారీగా పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు ముఖ్యంగా అతిథిగా హాజరైన. మద్దులపల్లి మార్కెట్ చైర్మన్. కమిటీ వారికి అండగా నిలిచి మూడు రోజులుగా కార్యక్రమంలో పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందించి కమిటీ వారికి అండగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో. వార్డు కౌన్సిలర్లు. బైరు కోటేశ్వరరావు కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ. గ్రామ పెద్దలు. సిహెచ్ వెంకట్ నారాయణ తదితరులు కమిటీ సభ్యులు. బైరు హరినాథ్ బాబు . బండారి ఉదయ్ కుమార్. దగ్గుల అంజిరెడ్డి.. బండారి వెంకటరామయ్య. ఉరిమెళ్ళ వెంకటేశ్వర్లు. బండ్ల లింగా చారి. తమ్మి పిచ్చయ్య చారి. రాయల శ్రీనివాసరావు. కల్లూరి ఉపేంద్ర చారి. బండ్ల వెంకటాచారి. పేర బోయిన శ్రీనివాసరావు. ఉరిమెళ్ళ లక్ష్మణ చారి. గ్రామ పెద్దలు భక్తులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి



ఎస్ యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, మహాత్మ జ్యోతిబాపూలే అధికారి శ్రీధర్ లతో కలిసి సంక్షేమ శాఖల వసతి గృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం తయారీ సమయంలో వంట చేసేవారు శుభ్రత నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నోడల్ అధికారులు, జిల్లా అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఏ జిల్లాలో లేనివిధంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అన్ని గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు బయటి ఆహారం తినకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పరీక్షల సమయం అయినందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉత్తమ ఫలితాల సాధన దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్, సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

# రాంప్ ద్వారా మహిళలకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణ మద్దతు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:

రాంప్ మహిళా త్వరణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎంఎస్ఎంఈ లకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణం మద్దతును అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య లతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళ వ్యవస్థాపకులకు ఐటీఈ - సి విభాగం, వీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు, భారత ఎంఎస్ఎమ్ఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో రాంప్ ద్వారా మహిళల నేతృత్వంలోని సంస్థలు, ఎంఎస్ఎమ్ఈ నిర్మాణాత్మక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. 2 సంవత్సరాల ఈ కార్యక్రమం ఎంపిక చేసిన మహిళా వ్యవస్థాపకులకు వ్యాపార వృద్ధిని వేగవంతం చేసేందుకు, వారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం అందిస్తుందని తెలిపారు. వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, తయారీ, హస్త కళలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలోని సంస్థలు, వ్యాపార నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి అభివృద్ధి, వైవిధ్యీకరణ, బ్రాండింగ్, మార్కెట్ ఆక్సెస్, క్రెడిట్ లింకేజ్ లకు నిపుణుల మార్గదర్శకత్వంలో మద్దతు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఎం నాన్ ఫామ్ సారయ్య, వి హబ్ సంచాలకులు జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఉహా, డా సల్మాన్, అబిద్, శ్రీకర్, ఈడిసి ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షల కార్యచరణ ఖరారు

జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:

10వ తరగతి వార్షిక పరీక్షల కార్యచరణ ఖరారు అయిందని జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు, ఎస్ఎస్సి ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25:


జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వేంపల్లి ప్రాంతంలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టిజిఎస్ ఆర్టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


# ఆట



# అభిషేక్ శర్మ స్థానంలో జట్టులోకి సంజూ శాంసన్!

టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన అసలైన సమరానికి తెరలేచింది. ఆదివారం (ఫిబ్రవరి 22) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, సౌతాఫ్రికా జట్లు సూపర్-8 పోరులో తలపడనున్నాయి. గత టీ20 వరల్డ్ కప్ ఫైనలిస్టుల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ అంటే అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా తుది జట్టు (గ్రాశ్రీఘఎఅఅస్త్ర-11) విషయంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నాకే అవుట్ కావడంతో, అతని స్థానంలో సంజూ శాంసన్‌ను తీసుకుంటారా అన్న సందేహాలు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో సంజూ శాంసన్ నెట్స్‌లో చాలా సేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడంతో, అతను తుది జట్టులోకి వస్తున్నాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. సాధారణంగా మ్యాచ్‌కు ముందు ఎవరైతే ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తారో, వారు ప్లేయింగ్-11లో ఉండే అవకాశం ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందు ఉంచగా, ఆయన చాలా ఆసక్తికరంగా స్పందించారు. "ఏంటి.. సంజూను ఆడించడం కోసం అభిషేక్ శర్మను తప్పించమంటారా? లేక నంబర్-3లో ఆడుతున్న తిలక్ వర్మను పక్కన పెట్టమంటారా?" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. దీన్ని బట్టి చూస్తుంటే, టీమ్ మేనేజ్మెంట్ అభిషేక్ శర్మపైనే పూర్తి నమ్మకంతో ఉన్నట్లు అర్థమవుతోంది. జట్టు ప్రదర్శనపై వస్తున్న విమర్శలను కూడా సూర్య సున్నితంగా తిప్పికొట్టారు. "ప్రస్తుతం అంతా బాగానే ఉంది. పవర్‌ప్లేలో 40-50 పరుగులు వస్తున్నాయి. మనం ద్వైపాక్షిక సిరీస్‌లలో భారీ స్కోర్లు సాధించడంతో అందరిలో అంచనాలు పెరిగిపోయాయి. ప్రతి మ్యాచ్‌లోనూ 220-240 పరుగులు చేయాలని ఆశించడం సహజమే. కానీ ఇక్కడి వికెట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయి. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ పరిస్థితులు వేరుగా ఉన్నాయి, వాటికి తగ్గట్టే మేము ఆడుతున్నాం అని సూర్య చెప్పుకొచ్చారు. ఓపెనింగ్ జోడీలో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కొనసాగే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివమ్ దూబే బలాన్ని ఇస్తారు. బౌలింగ్ విభాగంలో వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మధ్య పోటీ ఉన్నప్పటికీ.. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కే మొగ్గు ఎక్కువగా ఉంది.

# అభిషేక్ శర్మ గురించి టెన్షన్ లేదు





## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్

**టీమిండియా మ్యాచ్ అంటే చాలు స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ డకౌట్ల గురించే చర్చ జరుగుతోంది. అయితే మేనేజ్‌మెంట్ నుంచి అభిషేక్ శర్మకు కావాల్సినంత సపోర్ట్ లభిస్తోంది. అభిషేక్ శర్మ డకౌట్లపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ సరదాగా స్పందించాడు. తాను ఆందోళన చెందుతున్నది అభిషేక్ శర్మ ఫామ్ గురించి కాదని, ప్రత్యర్థి జట్ల గురించి ఆందోళన చెందుతున్నానని తనదైనశైలిలో బదులిచ్చాడు. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో టీమిండియా మొదటి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో నేడు తలపడనుంది. మ్యాచ్‌కు ముందు రోజు శనివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీ20ల్లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అభిషేక్ శర్మ పేలవ ఫామ్ గురించి ప్రశ్నలు అడిగారు.**

అభిషేక్ గ్రూప్ స్టేజ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ డకౌట్ అయ్యాడు. అయితే ఓపెనర్ బ్యాటర్ గురించి ఎలాంటి ఆందోళన లేదని, కానీ ప్రత్యర్థి జట్ల గురించి తనకు ఆందోళనగా ఉందని కెప్టెన్ సూర్య పేర్కొన్నాడు. 'అభిషేక్ శర్మ ఫామ్ గురించి ఆందోళన చెందుతున్న వారిని చూసి నేను ఆందోళన చెందుతున్నాను. అభిషేక్ శర్మ భవిష్యత్తులో ఎవరితో ఆడబోతున్నాడో ఆ జట్ల గురించి ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో అతనిని ఎదుర్కోబోయే జట్ల గురించి ఎక్కువ ఆందోళనగా ఉన్నారు. గత సంవత్సరం అభిషేక్ చాలా చేశాడు. ఇప్పుడు అతనికి మేం సహకరించాల్సిన సమయం వచ్చింది' అని సూర్య మద్దతుగా నిలిచాడు. ప్రతి మ్యాచులో 250 పరుగులు చేయాల్సిన అవసరం లేదని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. వికెట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయని ఆయన చెప్పారు. తదుపరి మ్యాచ్‌లలో వచ్చే పిచ్ సవాళ్లను తాము ఎదుర్కొంటామని తెలిపారు. భారత్ నెదర్లాండ్స్‌పై ఇక్కడి నరేంద్ర మోదీ స్టేడియంలోనే విజయం సాధించింది, ఇప్పుడు దక్షిణాఫ్రికాతో సూపర్-8 మ్యాచ్ కూడా అక్కడే జరగనుంది. ప్రస్తుత ఎడిషన్‌లో దక్షిణాఫ్రికా కూడా ఈ గ్రౌండ్‌లో 2 మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరగనుంది. నెదర్లాండ్స్ మ్యాచులో అభిషేక్ వరుసగా మూడవసారి డకౌట్ అయ్యాడు. అంతకుముందు పాకిస్తాన్, అమెరికాలపై కూడా ఖాతా తెరవలేదు. ఇప్పటివరకు టోర్నీలో ఓడిపోనప్పటికీ, ఇకనుంచి అభిషేక్ పరుగులు చేయడం జట్టుకు అవసరం. కానీ తన ఆటగాడికి కెప్టెన్ నుంచి సపోర్ట్ లభించింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా


CINEMA

# అల్లువారింట పెళ్లి సందడి

## పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానం

అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్-నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ -నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం.





ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.




# ది ప్యారడైజ్ నుంచి ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

# త్రివిక్రమ్-వెంకి కాంబోలో ఎకె 47

టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట. 10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు

ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం. ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్-వెంకీ ఇప్పుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రబీ ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయండి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్

## రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆదేశం

## ఈ సీజన్‌లో 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

## ముందస్తుగా గన్నీ బ్యాగుల సమీకరణ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

2025 -26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అయన తన చాంబర్లో 2025 - 26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. రబీ సీజన్‌లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా



ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అవసరమైతే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని, రైతులకు సమీపంలోనే సౌకర్యాలు కల్పించాలని, తగినన్ని గన్నీ బ్యాగులు ముందుగానే నిల్వ చేయాలని,గన్నీ బ్యాగుల కొరత రాకుండా రాష్ట్ర స్థాయి నుంచి సరఫరా కోరడం,హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో కార్మికులను సిద్ధంగా ఉంచడం,ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ముందుగానే గుర్తించి ఒప్పందాలు చేసుకోవడం ముందే పూర్తి చేయాలని చెప్పారు.తేమ శాతం ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పాడు కాకుండా చూడడం చేయాలన్నారు.పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరఫున 2025-26 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు.డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు, తదితరులు ఉన్నారు.

# బాబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు (ఎం):అక్షర కలం





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం అందరూ బాగుండాలి అందులో మేముండాలి"అనే ఆలోచన నుండి స్థాపించబడినది "బాబీ ఫౌండేషన్ సంస్థ" ఈ రోజు భాభి ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీ లో గట్టు బిక్షపతి (గట్టు రాజు గారి తండ్రి)గారు స్వర్గస్థులైనందున భాభి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కూరెళ్ల అనిత 12వ వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతు 5000/-రూ..లు ఆర్దిక సహాయం చెసారు.ఎ కష్టం వచ్చిన భాభి ఫౌండేషన్ సంస్థ తరపున మెము అండగా ఉంటామని భరోసానిచ్చారు, ఈ కార్యక్రము లో ూాజూ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాక అధ్యక్షులు పోతగాని మల్లేష్. బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గే నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు చంద్రయ్య,ఎం జంగీర్, గట్టు ఎల్లయ్య ,గట్టు శ్రీరాములు, గట్టు శేఖర్ గట్టు శాంతి, వేముల అశోక్ డబ్బేటి లక్ష్మణ్ ,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, బద్దల వెంకటేష్ కొంగరి విద్యాసాగర్ ,వేముల సురేష్ ,బొడ్డు ప్రభాకర్, గట్టు సునిల్ ,వేముల గణేష్, వేముల నవీన్ ,ఇశీజమూరి నరసింహ , కొండపల్లి అబ్బాసాయిలు, గట్టు నర్సింహ. గంగారపు రాజు, అర్జున్, గట్టు యాదయ్య,దుర్గా ప్రసాద్, అజయ్,తనుష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ బిస్ ధనలక్ష్మి చందర్ గౌడ్



ఆత్మకూరు (ఎం)అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఇందిరానగర్ కాలనీకి చెందిన గట్టు బిక్షపతి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు ఈరోజు ఆయన దశదినకర్మ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ,మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,అజీముద్దీన్,జయశ్రీ అబ్బ సాయిలు, నాతి రాజు ,వార్డు సభ్యులు గట్టు విశాల్ బూడిద వెంకన్న, స్వామి, బిజెపి నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బండారి సత్యనారాయణ, గట్టు శంకర్, కదిరి దశరథ గట్టు ఇస్తారి, జ్ఞానేశ్వర్, విజయ్, చంద్రయ్య పరుశరాములు, రాజు, రాజేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట:అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఆర్డీవో కృష్ణ



రెడ్డి,డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు.గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు,గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ గారు కృషిచేసారన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## అనుముల ప్రాథమిక పాఠశాల తనిఖీ

## మరుగుదొడ్ల నిర్వహణపై హెడ్ మాస్టర్‌కు కలెక్టర్ సీరియస్ ఆదేశాలు






ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పాఠశాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, అనుముల మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పుడు తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అంతేకాక నల్లాల ద్వారా ఏర్పడ్డ లీకేజీలను వెంటనే అరికట్టాలని చెప్పారు. పాఠశాల టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు. టాయిలెట్లలో చీకటి ఉందని అందువల్ల వెంటనే బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టాయ్ లెట్లతో లతోపాటు, పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు విద్యతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను బోధించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతంగా వారు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో కూడా విద్యార్థులతో మాట్లాడి టాయిలెట్స్ ఉపయోగం, టాయిలెట్లు ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా నీటిని వాడాలని,టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రెడ్ కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాట్లపై అడిగారు.రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు గురించి అడిగారు. ఫోటోలు తీసుకున్నారా? మీ ఇంటిపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రఘు, ట్రాన్స్ కో తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# అమ్మకు పరీక్ష.. చిన్నారికి నిరీక్షణ

## దేవరకొండ ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద హృదయాన్ని హత్తుకునే దృశ్యం

అక్షరకలం దేవరకొండ



అది ఒక పరీక్షా కేంద్రం.. అక్కడ వందలాది మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కలంతో యుద్ధం చేస్తున్నారు. కానీ బయట మాత్రం ఓ పసిపాప తన 'లోకం' కోసం కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తోంది. నల్గొండ జిల్లా దేవరకొండ ప్రభుత్వ బాలుర కళాశాల వేదికగా జరిగిన ఈ సంఘటన అక్కడి వారిని కంటతడి పెట్టించింది.అమ్మ కోసం మూడు గంటల పోరాటం. వివరాల్లోకి వెళ్తే.. ఒక విద్యార్థిని తన ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు దేవరకొండ కేంద్రానికి చేరుకుంది. చంకలో పసిపాప.. ఒక పక్క చదువుపై మక్కువ, మరోపక్క బిడ్డపై మమకారం. పరీక్ష సమయం కావడంతో తన చిన్నారిని వెంట తెచ్చుకున్న బంధువుకు అప్పగించి భారమైన గుండెతో పరీక్షా గదిలోకి వెళ్ళింది. లోపల అమ్మ పరీక్ష రాస్తుంటే.. బయట ఎండలో ఆ పసిగుడ్డు అమ్మ స్పర్శ కోసం మూడు గంటల పాటు నిరీక్షించింది. బంధువులు ఎన్ని రకాలుగా బుజ్జగించినా, ఆ చిన్నారి కళ్లు మాత్రం కాలేజీ గేటు వైపే చూస్తూ ఉన్నాయి.పరీక్ష ముగిసి గంట మోగగానే.. బయటకు వచ్చిన తల్లిని చూడగానే ఆ చిన్నారి ఒక్కసారిగా కేకలు వేస్తూ ఆమె ఒడిలోకి చేరింది. అప్పటివరకు మౌనంగా ఉన్న ఆ పసిపాప, అమ్మను చూడగానే ఒక్కసారిగా బిగ్గరగా ఏడుస్తూ తన ఆవేదనను తెలియజేసింది. తన బిడ్డను గుండెలకు హత్తుకున్న ఆ తల్లి కళ్లు కూడా చెమర్చాయి. చదువుకోవాలనే పట్టుదల ఒకవైపు.. బిడ్డపై ప్రేమ మరోవైపు.. ఈ రెండింటి మధ్య సాగిన ఆ తల్లి నిరీక్షణ గెలిచిందని అక్కడ ఉన్నవారు చర్చించుకున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మార్చి మొదటి వారానికల్లా పనులు పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్


**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాల్లో 'గృహ జ్యోతి' లబ్ధిదారులకు ఉద్దేశించిన రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కనగల్ గ్రామంలో టీఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో జరుగుతున్న సోలార్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాలు ఎంపిక కాగా, జిల్లాలో కనగల్, అనుముల, ముదిగొండ గ్రామాలను పైలెట్ పద్ధతిన ఎంపిక చేశారు. ఈ మూడు గ్రామాల్లోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై 2 కిలోవాట్ల సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తారు. ?ఒక్కో సోలార్ యూనిట్ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. లబ్ధిదారులు తమ అవసరానికి పోను మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయవచ్చు. దీనివల్ల అటు ప్రభుత్వానికి, ఇటు లబ్ధిదారులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. కనగల్ గ్రామంలో ఇప్పటికే 77 ఇళ్లపై పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన ఇళ్లకు రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల చెల్లింపుపై ఆరా తీశారు. శాంక్షన్ ఆర్డర్ వచ్చాక ఫోటో క్యాప్చర్ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కనగల్ మండలంలో కేవలం 47శాతం మాత్రమే రైతు రిజిస్ట్రేషన్ పూర్తి కావడంపై అసహనం వ్యక్తం చేశారు. నెలాఖరుకల్లా 100శాతం పూర్తి చేయాలని, ఇతర ప్రాంతాల్లో ఉన్న రైతులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి రిజిస్ట్రేషన్ చేయించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ?ఈ పర్యటనలో రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, ట్రాన్స్‌కో ఏఈ కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రెటరీ వీరబాబు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనులపై కౌన్సిలర్ ప్రత్యేక శ్రద్ధ



**అక్షరకలం దేవరకొండ**

పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ అంకురి సుమలత వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. బుధవారం వార్డులోని వివిధ వీధుల్లో పర్యటించిన ఆమె, మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను స్వయంగా పర్యవేక్షించి తొలగింపజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, దోమల వ్యాప్తి చెందకుండా మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యతగా పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి





**అక్షరకలం దేవరకొండ**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) కేంద్రంలో పరీక్షలు రాసేందుకు విద్యార్థినులు భారీగా తరలివచ్చారు.

**అన్ని దారులు పరీక్ష కేంద్రాల వైపే..**

ఉదయం నుంచే పరీక్షా కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. దేవరకొండ చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం ఉత్సాహంగా తరలివచ్చారు. కొందరు విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో రాగా, మరికొందరు తమ తల్లిదండ్రులతో కలిసి బైక్‌లపై, ఇంకొందరు ఆటోల్లో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా సమయానికి ముందే చేరుకోవాలనే నిబంధనతో విద్యార్థులు గంట ముందే కేంద్రాల వద్దకు చేరుకుని తమ హాల్ టికెట్ నంబర్లను చూసుకుంటూ కనిపించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు మరియు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. పోలీసులు గట్టి నిఘా ఉంచారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున అధికారులు గేట్ల వద్ద కచ్చితంగా తనిఖీలు చేపట్టి విద్యార్థులను లోపలికి అనుమతించారు. విద్యార్థులు ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరవుతుండటంతో అటు తల్లిదండ్రుల్లోనూ, ఇటు విద్యాశాఖ అధికారుల్లోనూ సంతృప్తి వ్యక్తమవుతోంది.

# మైనారిటీలకు స్వయం ఉపాధి పథకాలు

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను రెండు ముఖ్యమైన ఆర్థిక సహాయ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి. విజయేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కా, కాశా ముస్లింలకు టూల్‌కిట్లు, జనరేటర్లు, రాళ్లు కత్తిరించే వృత్తిలో ఉన్నవారికి రూ. 60,000 విలువైన టూల్‌కిట్ మరియు జనరేటర్‌ను 100 శాతం సబ్సిడీతో అందిస్తారు. వయస్సు 21-55 ఏళ్లు ఉండాలి. మైనారిటీ యువతకు ఈ-స్కూటర్లు: ముస్లిమేతర మైనారిటీ యువతకు (సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ) ఉపాధి కోసం ఈ-స్కూటర్లు పంపిణీ చేస్తారు. యూనిట్ ధర రూ. 1.50 లక్షలు కాగా, ప్రభుత్వం 80శాతం (రూ. 1.20 లక్షలు) సబ్సిడీ ఇస్తుంది. లబ్ధిదారుడు 20శాతం (రూ. 30,000) చెల్లించాలి. (వయస్సు 21-40 ఏళ్లు, 10వ తరగతి ఉత్తీర్ణత, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి). ఆన్‌లైన్ ద్వారా ఫ్ట్రీజూ:ౕ/ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో మార్చి ఒకటి లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అయితే గత 5 ఏళ్లలో కార్పొరేషన్ నుండి ఎలాంటి లబ్ధి పొంది ఉండకూడదు. రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం తప్పనిసరి. ?నల్లగొండ జిల్లాలోని అర్హులైన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వంద కోట్లు ఖర్చు చేసినా "వెక్కిరిస్తున్న నిరుద్యోగం"

**ఉత్సవ విగ్రహంగా ఐటీ టవర్**

**నిరుపయోగంగా 100 కోట్ల భవనం**

**డివైఎఫ్ఐ నిరసన**

**ప్రభుత్వాల నిర్లక్ష్యం అంటూ విమర్శ**

**మంత్రి చొరవ తీసుకోవాలని డిమాండ్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





నల్గొండ యువత ఐటీ కలలు కల్లలవుతున్నాయి. వందల కోట్లు వెచ్చించి నిర్మించిన భవనం ఉంది.. కానీ అందులో కొలువులు ఇచ్చే కంపెనీలే లేవు. స్థానికంగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ నిరుద్యోగులకు నేడు నిరాశే మిగులుతోంది. ఈ నేపథ్యంలో, నల్గొండ ఐటీ టవర్ వద్ద బుధవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నల్గొండ జిల్లా యువతకు స్థానికంగా ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ విమర్శించారు. బుధవారం నల్గొండ పట్టణంలోని ఐటీ టవర్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం వంద కోట్ల రూపాయల వ్యయంతో ఐటీ టవర్‌ను నిర్మించి, జిల్లా యువత హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ నేడు అది కేవలం సోషల్ మీడియా రీల్స్ కోసం మాత్రమే ఉపయోగపడుతోందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు జాబ్ మేళాలు నిర్వహించి ఆశలు కల్పించిన పాలకులు, అధికారంలోకి వచ్చాక ఐటీ టవర్‌ను పక్కన పెట్టేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం నిర్మించిందనే నెపంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. గతంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న జిల్లా మంత్రి, వెంటనే స్పందించి ఐటీ టవర్‌లోకి అంతర్జాతీయ సంస్థలను, పెట్టుబడులను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్సిటీల పేరుతో మళ్లీ కోట్లు ఖర్చు చేసే కంటే, ఉన్న ఐటీ టవర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, నాయకులు సైఫ్, కిరణ్, రియాజ్, కుమార్, తరుణ్, కార్తీక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు జరపాలి- డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

**అక్షరకలం దేవరకొండ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. దీనిపై ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం



ఏర్పాటు చేసి, ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరాలని సూచించారు. చట్టబద్ధత లేకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్ హామీని అమలు చేయాలి. రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపాలి. ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చొల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, కడారి రాములు, భీమగోని శివ గౌడ్, బొమ్మిడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టరు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజర య్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ఉచిత కంటి పరీక్ష శస్త్ర చికిత్స శిబిరం

**మందమర్రి/ చెన్నూరు ఫిబ్రవరి 25 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి పట్టణంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్.ఎం.పీ) సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి పరీక్ష, శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. మార్కెట్ ఏరియాలోని పాల చెట్టు సమీపంలోని ఆర్.ఎం.పీ సంఘం కార్యాలయంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నిర్వహించిన ఈ శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుడు డాక్టర్ బి.వి. రఘునందన్ పాల్గొని రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మొత్తం 45 మందికి కంటి పరీక్షలు చేయగా, అందులో 20 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అవసరమైన వారికి



డాక్టర్ రఘునందన్ హాస్పిటల్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# యూరియా యాప్ రద్దు చేయాలి

## రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

## రైతులతో కలిసి సిపిఎం ధర్నా



**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా యాప్ ను ఎత్తివేసి రైతులకు సరిపడా అందించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. బుధవారం పానగల్లు పిఎసిఎస్ గోదాం ముందు రైతులతో కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా పంపిణీ పై సరైన ప్రణాళిక లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు పొలాలు పొట్టదశలో ఉన్నాయని, ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు. యాప్ ద్వారా వస్తున్న ఓటీపీ నెంబరు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ రద్దుచేసి రైతాంగానికి సరి పడ అన్ని షాపులలో నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోజు వందలమంది రైతులు పనులు వదులుకొని యూరియా కోసం ఎదురుచూస్తున్నారని నిమిషంలో స్టాక్ అయిపోయినట్టుగా చూపిస్తుందని అన్నారు విడతల వారీగా ఇవ్వడం ద్వారా యూరియా వేసిన పంట పెరిగి వేయని పంట ఎదగకపోవడం వలన దిగుబడి తగ్గి రైతు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు యాప్ రద్దుచేసి పంటకు అనుగుణంగా అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కన్నెకంటి సత్యనారాయణ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి సిపిఎం, రైతు సంఘాల నాయకులు సింగం రాములు ఆదిరెడ్డి రుద్రాక్ష యాదయ్య, నకరికంటి జానయ్య, ఆవుల అనురాధ, కనుకుంట్ల ఉమారాణి, రుద్రాక్షి రామచంద్రు, సోములు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మార్కండేయ స్వామి 'విమాన రథోత్సవం'

**అక్షరకలం, చండూరు**



చండూరు పట్టణంలో శ్రీ మార్కండేయ స్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి ఆలయ ప్రాంగణంలో "విమాన రథోత్సవం" కనులపండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అనంతరం సుందరంగా అలంకరించిన రథంపై అధిష్టింపజేశారు. మంగళవాయిద్యాలు, భక్తుల నామస్మరణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా,భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. పట్టణ పురవీధులన్నీ భక్తుల కోలాహలంతో కిక్కిరిసిపోగా,స్థానిక మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మార్కండేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయడంతో జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా కొనసాగుతున్నాయి.

# బి.వి.ఆర్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్ష, శస్త్ర చికిత్స శిబిరం

**మందమర్రి/ చెన్నూరు ఫిబ్రవరి 25 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి పట్టణంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్.ఎం.పీ) సంఘం ఆధ్వర్యంలో బుధవారం జి.వి.ఆర్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్ష, శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. మార్కెట్ ఏరియాలోని పాలచెట్టు సమీపంలోని ఆర్.ఎం.పీ సంఘం కార్యాలయంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నిర్వహించిన ఈ శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుడు డాక్టర్ బి.వి. రఘునందన్ పాల్గొని రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మొత్తం 45 మందికి కంటి పరీక్షలు చేయగా, అందులో 20 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అవసరమైన వారికి డాక్టర్ రఘునందన్ హాస్పిటల్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# వెన్నచేడ్‌లో రంజాన్ ఐక్యత గర్జన

**కాంగ్రెస్ నేత దోమ పులిందర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఘనవిజయం**

**గండీడ్. ఫిబ్రవరి 25. అక్షర కలం**



వెన్నచేడ్ గ్రామం రంజాన్ ఆధ్యాత్మిక వెలుగులతో కళకళలాడింది. పవిత్ర ఉపవాస దీక్షలను ముగించుకున్న ముస్లిం సోదరుల కోసం కాంగ్రెస్ నాయకుడు దోమ పులిందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు గ్రామంలో ఐక్యతకు నాంది పలికింది.
సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేయగా, వివిధ వర్గాల నాయకులు, గ్రామ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో సౌభ్రాతృత్వం ప్రతిఫలించేలా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ఇఫ్తార్ విందుకు మాజీ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి, కమ్మరి రమేష్ చారి, షేక్ అలీ, అరబ్ ఖాజా, రాములు గౌడ్, బాలయ్య, రాములు, గువ్వల వెంకటయ్య, మైసగళ్ల గోపాల్, చల్ల వీరేంద్ర, ఎండి ఇజాజ్ పాషా, దొడ్డే బాల్రాజ్ తదితరులు హాజరై ఐక్యతకు చిహ్నంగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం కేవలం ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాదని, పరస్పర గౌరవం, సహనం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో మతసామరస్యాన్ని కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. వెన్నచేడ్‌లో జరిగిన ఈ ఇఫ్తార్ విందు సామాజిక ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఈనెల 17వ తేదీన గుండ్రంపల్లి శివారులో బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాల పైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శేఖర్ (34) అనే వ్యక్తి ఫిబ్రవరి 17వ తారీఖున ఉదయం కూలి పని కోసం సొంత గ్రామం భైరవునిబండ గ్రామం నుండి తన తోటి మిత్రునితో చౌటుప్పల్ కు వెళుతుండగా మార్గమధ్యలో గుండ్రంపల్లి స్టేజి వద్ద బైక్ అతివేగంతో బైక్ నడపడంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో శేఖర్ అనే వ్యక్తి కి తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. ఆస్పత్రిలో 24 వ తేదీన మృతి చెందాడని తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై మామిడి రవి తెలిపారు..



# అంబేద్కర్ బాటలో..

# "ప్రశ్నే ఒక మహాశక్తి"

## పదో తరగతిలో వంద శాతం ఫలితాలే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## ప్రశాంతంగా రాసి విజయం సాధించండని విద్యార్థులకు సూచన

## సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కలెక్టర్ ఓరియంటేషన్, కౌన్సిలింగ్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇందుకు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను పొందాలన్నారు. బుధవారం ఆయన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్, కౌన్సిలింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలా చదివామన్నది ముఖ్యం కాదని, పరీక్ష ఎంత బాగా రాశామన్నది ముఖ్యమని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే టీచర్ల ద్వారా ముందే నివృత్తి చేసుకోవాలని, ప్రశ్నించినప్పుడే లాభం కలుగుతుందని, ఈ సూత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం జిల్లాలో ఎస్ సి హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత 93% శాతం ఉండగా, ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి సబ్జెక్టు, ప్రతి లెసన్ బాగా చదవడమే కాకుండా, రివిజన్ చేయాలని ఇందుకు పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని, భవిష్యత్తు మొత్తం దీనిపైనే ఆధారపడి ఉంటుందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, ఉద్యోగాలు సాధించేందుకు, అలాగే బ్యాంకు ద్వారా పొందే రుణాలు పొందేందుకు పదవ తరగతి మార్కులను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల బాగా చదివి మంచి మార్కులు పొందాలన్నారు. కాగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఈ సంవత్సరం జిల్లాలో 726 మంది హాజరవుతున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ తెలిపారు. ఎస్ సి సంక్షేమ హాస్టళ్ల సంక్షేమ అధికారులు, ట్యూటర్స్ తదితరులు ఉన్నారు.

# పది పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## హాజరుకానున్న 19,835 మంది విద్యార్థులు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,ప్రధానోపాధ్యాయులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సంవత్సరం జిల్లాలో 19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకు 106 రెగ్యులర్, 3 ప్రయివేట్ మొత్తం 109 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సెంటర్‌లో సిబ్బంది నియామకం, స్పెషల్ స్క్వాడ్ ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరాదని, అన్ని పరీక్ష కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, బెంచ్ లు ఏర్పాటు చేసుకోవాలని,విద్యార్థులకు తాగునీటి సదుపాయం, మూత్రశాలల సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఉండాలన్నారు. ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే, సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా డీఈఓ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల రోజు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం అమలు చేయనున్నట్లు చెప్పారు. తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేయాలన్నారు. సీఎస్, డీవోలకు అందించిన మాన్యువల్ ప్రకారం విధులు నిర్వర్తించాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించడమే అందరి బాధ్యత అని కలెక్టర్ చెప్పారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, ఉన్నారు.



# 43 కోట్ల ప్రభుత్వ ధాన్యం కుంభకోణం

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నగదు, మూడు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం**




**అక్షరకలం నల్గొండ**

ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 43 కోట్ల భారీ నష్టం కలిగించిన కేసులో ప్రధాన నిందితులను నల్లగొండ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ఈ కేసు వివరాలను వెల్లడించారు. సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. 2022-23 రబీ సీజన్‌లో నిందితులు నల్లగొండ జిల్లాలోని సుమాంజలి పార్ బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్జాలబావి), వరలక్ష్మి పార్ బాయిల్డ్ మిల్ (చిట్యాల), మనోహర ఆగ్రో ఫుడ్ ప్రాడక్ట్స్ (మునుగోడు) మిల్లుల ద్వారా ప్రభుత్వంతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు.కాగా ప్రధాన నిందితుడు కందుకూరి మహేందర్ నేతృత్వంలో, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి తిరిగి బియ్యం అప్పగించాల్సి ఉండగా, నిందితులు కుట్రపూరితంగా ఆ ధాన్యాన్ని అక్రమంగా బయట విక్రయించారు. 13,170.061 మెట్రిక్ టన్నుల ధాన్యం ద్వాంప్రభుత్వానికి కలిగిన నష్టం రూ. 43 కోట్లు అని తెలిపారు. మిల్లుల వారీగా నష్టం వివరాలు సుమాంజలి మిల్ రూ. 22 కోట్లు, వరలక్ష్మి మిల్ రూ. 19.33 కోట్లు, మనోహర మిల్ రూ. 1.47 కోట్లు. నల్గొండ డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. బుధవారం ఉదయం 11:00 గంటలకు దోమలపల్లి గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్నవి రూ. 1,09,000 నగదు, 3 సెల్ ఫోన్లు, ఒక బెలెనో కారు (౧+-07-ూ-9927). ఈ కేసులో మాశెట్టి రాధా కృష్ణ, మేడమ్ కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్, కందుకూరి రవి కుమార్, బూరుగు బాలకృష్ణ తదితరులు పరారీలో ఉన్నారు. వీరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్పి తెలిపారు. దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సీఐలు రాఘవరావు, నాగరాజు, ఎస్.ఐ సైదాబాబు, సిబ్బందిని, ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మధ్యాహ్న భోజన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 :**

నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, గుడ్డు, ఆలుగడ్డ వంకాయ టమాటా కూరలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆకుకూర పప్పు ఎందుకు చెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి విద్యార్థికి సరిపోయే విధంగా వండించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. మెనూ పాటించకుంటే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. మార్చి 14 నుండి జరగబోయే పరీక్షలకు అత్యంత పకడ్బందిగా సిద్ధం కావాలని సిలబస్ ఎక్కువ సార్లు రివిజన్ చెయ్యాలని తెలిపారు. సోషల్ పిరియడ్ కావున చరిత్ర గురించి బట్టి పట్టకుండా ఎలా గుర్తించుకోవాలో పలు సూచనలు చేశారు. పదవ తరగతి అనేది జీవితానికి ఒక పునాది వంటిదని ప్రతి ఒక్కరు మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.

# చత్తీస్ ఘడ్ వలస కూలీకి అస్వస్థత

**జోలే కట్టి తరలింపు**

**108 కు గ్రామస్థుల సమాచారం**

**వెంకటాపురం వైద్య శాలకు తరలింపు**

**నూగురు వెంకటాపురం( అక్షర కలం)**

మండల పరిధిలోని గోదావరి లంకలో మిర్చి తోటల్లో కూలీ పనుల కోసం చత్తీస్ ఘడ్ రాష్ట్రం



నుంచి కూలీలు వలస వచ్చి పనులు చేసుకుంటున్నారు. కాగా బుధవారం వలసకూలీ కుంజ మంగు కు తీవ్ర అస్వస్టకు గురై నడవలేని పరిస్థితికి చేరుకున్నాడు. గమనించిన తోటి కూలీలు జోలీ కట్టి వైద్యశాలకు తరలిస్తుండగా ఊరి చివరకు రాగానే గ్రామస్తులు చూసి 108 కు సమాచారం అందించారు. ఉరి చివరి నుండి 108 ద్వారా వెంకటాపురం వైద్య శాల కు తరలించారు మంగును సూమారు మూడు కిలో మీటర్లు తీసుకు వచ్చి 108లో ఎక్కిచారు. వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు చికిత్స నిర్వహించారు

# క్రీడలకు తెలంగాణ ఒక మోడల్‌గా నిలువాలి

**తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఒక కర్మాగారంగా మారాలి–మంత్రి వాకిటి శ్రీహరి**

**2026-27 ఏడాదికిగాను యువజన సర్వీసులు, క్రీడల శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష**

**సమీక్షలో పాల్గొన్న జయేష్ రంజన్, సోనిబాలాదేవి, ఉన్నతాధికారులు**

**హైదరాబాద్ : ఫిబ్రవరి 25,( అక్షర కలం న్యూస్ ):**

యువజన సర్వీసులు, క్రీడల శాఖలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు ఒ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందున్న, తెలంగాణను క్రీడారంగాన్ని అగ్రగామి నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీ విద్యాలయాల వరకు అన్ని వసతులతో క్రీడా స్టేడియాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. క్రమశిక్షణతోనే క్రీడాకారులు ఉన్నతస్థాయికి చేరుతారని, క్రీడలతోపాటు విద్యార్థి, యువజనులకు క్రమశిక్షణ కూడా అలవరుచుకునేలా శిక్షణ ఇవ్వాలని మంత్రి వివరించారు. స్పోర్ట్స్ స్కూల్క్ అభివృద్ధి, హాకీంపేట, వనపర్తి, వరంగల్ వంటి ప్రాంతాల్లో స్కూళ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసేలా ప్రభుత్వం ముందుకుపోతుందని, అందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో డ్రాపవుట్స్ కాకుండా ఏదో ఒక క్రీడలో ప్రతిభచాటి ఉన్నతస్థాయి ఎదిగేలా విద్యార్థులను తయారు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్టేడియాల ఏర్పాటు, ఆటల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు ఆసక్తి



చూపుతున్నారని, వారి అభిప్రాయాలను కూడా తీసుకొని ఆయా నియోజకవర్గాల్లో కావాల్సిన పనులను పరిగణనలోకి తీసుకొని బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అధికారులకు సూచించారు. క్రీడా పాలసీ ద్వారా ఏం చేయబోతున్నాం?, కోచ్‌లకు వేతనాలు ఏ స్థాయిలో ఇస్తున్నాం? క్రీడాకారులకు ఆర్థిక సహాయం ఎంత ఇస్తున్నాం? మౌలిక సదుపాయాల విషయంలో ఎన్ని నిధులు కేటాయిస్తున్నాం? వంటి అంశాలు బడ్జెట్‌లో సమగ్రంగా ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గతంలో కంటే మెరుగ్గా 2026-2027 బడ్జెట్ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో క్రీడలకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రికి స్పోర్ట్స్ అథారిటి ఎండీ సోనిబాలాదేవి వివరించారు. క్రీడలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. తెలంగాణలో ఆటలు అద్భుతంగా ఉండాలని, అందుకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్‌కు మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు.

**యువజన సర్వీసుల శాఖ ఒక కర్మాగారం కావాలి–మంత్రి వాకిటి శ్రీహరి**

తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఒక కర్మాగారం కావాలని పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు ఒ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సెట్విన్, స్టెప్ లు తెలంగాణ యువతకు ఉపాధి చూపించే కేంద్రాలు కావాలని మంత్రి అకాంక్షించారు. అందుకోసం ప్రతి నియోజవర్గ కేంద్రంలో 2 ఎకరాల వైశ్యల్యంతో ప్రత్యేక భవనాలను ఏర్పాటు చేసి యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సెట్విన్ లో శిక్షణ తీసుకున్నవారు ఎక్కడైనా పనిచేసేలా ఒక గుర్తింపు ఇచ్చేలా శిక్షణ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సెట్విన్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. యువజన సర్వీసుల శాఖను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉండాలని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలాదేవి, డైరెక్టర్ బాషా, స్పోర్ట్స్ విభాగం అడ్మినిస్ట్రేటర్ అనిత, అకౌంటెంట్ సుజాత, డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, రవితేజ, ఈఈ శ్రీనివాసరావు, సెట్విన్ ఎండీ ఎం ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ టి ఓంప్రకాశ్, అకౌంట్ ఆఫీసర్ జి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్టెప్ మేనేజర్ జే నాగేందర్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు రక్షణ కరువైందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా రెడ్డి అన్నారు. సిద్దిపేటలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిద్దిపేట కాళ్లకుంట కాలనీకి చెందిన వివాహిత మహిళపై కాంగ్రెస్ నాయకుడు అత్యాచారయత్నం చేయడం దారుణమని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికక్కడ మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు పెరిగిపోయాయని ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆమె మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాము ఏం చేసినా చెల్లుతుందని అహంకారంతో ఒక మహిళపై అత్యాచారయత్నం చేసి గాయపరచడం సిగ్గుచేటని, ఇలాంటి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు. పోలీసు యంత్రాంగం ఇలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు.ప్రభుత్వాలు మహిళా సాధికారత అంటూ ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సమాజంలో మహిళలకు రక్షణ లేదని,పట్టపగలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎన్ని రక్షణ చట్టాలు తీసుకొని వచ్చిన ఏలాంటి ప్రయోజనం చేకూరడం లేదని మహిళా చట్టాల పైన మగవాళ్లకు నిర్బంధ శిక్ష ఇవ్వడంతో పాటు నేరానికి పాల్పడ్డ వారిపై కఠినమైన శిక్షలు ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా శిక్షించినప్పుడే కొంత వరకు సమాజంలో అరికట్టగలుగుతామని అన్నారు. బాధిత మహిళకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రతి పేదింటికి గౌరవనివాసం**

**సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**

సిద్దిపేట నియోజకవర్గం నారాయణరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన బిట్ల నర్మదా -- యాదగిరి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కాంగ్రెస్ రేవంత్ అన్న ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పేద కుటుంబాలకు గౌరవంతో జీవించే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుగ్గ రాజేశ్వర ఆలయ చైర్మన్ కరుణాకర్ భాగన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజ్ వీర్,బిట్ల శ్రీనివాస్,బింగి యాదగిరి,మాటిల్లా కనకయ్య,ఉప సర్పంచ్ పర్శరాములు,నాగరాజు వార్డు మెంబెర్,అశోక్,ఎర్ర మహేందర్,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,మేరుగు రాజు,కృష్ణమూర్తి అజమాత్,బుస్సా వంశీ,పిల్లి నర్సింహులు స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజుకు వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**



సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ది రాములు మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఆ చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్బన్ అధ్యక్షులు బిక్షపతి,డీసీసీ మహిళ అధ్యక్షులు లక్ష్మి,దాస అంజన్న,నాంచారుపల్లి సర్పంచ్ నర్సింహా రెడ్డి, ఎర్ర మహేందర్,మేరుగు రాజు, టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణ మూర్తి బుస్సా వంశీ తదితరులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. కుటుంబ సభ్యులతో సత్సంభాషణ జరిపిన హరికృష్ణ చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ ఇబ్రహీం నియామకం

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**



సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావుపేట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా జక్కాపూర్ గ్రామానికి చెందిన ఎండీ ఇబ్రహీం ను నిమించినట్లు జిల్లా అధ్యక్షుడు మజార్ మాలిక్ నియామకపత్రాన్ని జారీచేశారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,చేతులమీదుగా ఇబ్రహీం కు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే దిశగా పనిచేయాలని కోరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనీ చూచించారు. నూతనముగా నియామకం అయినా ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్ ,రాగుల అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చిన్నకోడూరు మండలం ఎల్లమ్మ జాలు వార్డ్ మెంబెర్ దానబోయిన శివరాణి మరియు చౌడారం గ్రామపంచాయతీ మహిళలు కొంకటి మమత కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎదుగాని లహరి, చిన్నకోడూరు మండల మహిళా అధ్యక్షురాలు సింగిరాల బాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డి ఎస్ పి పాత్రపై విచారణ జరపాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,ఏజే రమేష్



**అక్షర కలం/భద్రాచలం**

కుల దురహంకారంతో రెండు నెలల చిన్నారి నీ అత్యంత పాశవీకంగా హత్య చేసిన అగ్రవర్ణ పెద్దలను వెంటనే అరెస్టు చేసి ఎస్ టి ఎస్ సి ఎట్రాసిట్ తోపాటు హత్య కేసులు నమోదు చేసి అత్యంత కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర జాతరలో జరిగిన ఘటనపై దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాకు అతి సమీపంలోనే కుల దూరాంకార హత్య జరిగిన ఇప్పటివరకు ముఖ్యమంత్రి గాని రాష్ట్ర డిజిపి గానిస్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు దళిత మహిళ దేవుని దర్శనానికి వస్తే విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా రెండు నెలల చిన్నారిని అత్యంత పాశువికంగా హత్య చేసిన అగ్రవర్ణాల పెద్దలకు ముఖ్యమంత్రి వత్తాసు పలకటం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రేక్ష పాత్ర వహిస్తున్న నాగర్ కర్నూల్ డిఎస్పీని సైతం విచారణ చేపట్టాలని అతని పేరు కూడా నిందితుల జాబితాలో చేర్చాలని ఏజె రమేష్ డిమాండ్ చేశారు. చిన్నారి హత్యకు కారణము కావటంతో పాటు చిన్నారి తండ్రిని సైతం గదిలో బంధించి అత్యంత కిరాతకంగా దాడి చేశారని దానిపై కూడా విచారణ చేపట్టాలని కోరారు దేశవ్యాప్తంగా కుమ్మెర జాతరఘటన చర్చిజరుగుతుంటేహోంశాఖచేతిలోపెట్టుకున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమాత్రంనిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం అగ్రకులాలకు దాసోహం అవ్వటమేనని అన్నారు వెంటనే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి.వెంకట రామారావు,పారేల్లి.సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల.లీలావతి,నకిరేకంటి. నాగరాజు,కొలగాని.రమేష్,కొరడా. శ్రీనివాస్,ఎస్.అజయ్ కుమార్,సంద్ర . భూపేంద్ర,శాఖ కార్యదర్శులు గోవర్ధన,ఝాన్సీ,ఎర్రంశెట్టి.పూర్ణిమ, కొరసా.రవి,రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన నూతన మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్



**అక్షర కలం వనపర్తి :**

మున్సిపల్ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన ఎస్పీ ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాలి ఎస్పీ సూచన బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎస్ ఎల్ ఎన్, మాదవి రమేష్ జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఎస్పీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరిపాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా భద్రత,ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం సమాజంలో విశ్వాసం, శాంతి, ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన అన్నీ కలిసివచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలు, భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగించాలని ఎస్పీ అన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అక్షర కలం వనపర్తి :**

జిల్లాలోని అన్ని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, ముఖ్య పర్యవేక్షకుడికి చీఫ్ సూపరింటెండెంట్ పలు సూచనలు చేశారు. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించే ముందు కచ్చితంగా తనిఖీలు నిర్వహించాలని,ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లు, గడియారాలు వంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిం చవద్దని ఆదేశించారు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలని అధికారులకు సూచించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రంలో ఒఆర్ఎస్ ప్యాకెట్లను



అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.చీఫ్ సూపరింటెండెంట్ వివరాల ప్రకారం తొలిరోజున తమ పరీక్ష కేంద్రం లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు మొత్తం 385 మంది విద్యార్థులకు గాను 370 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంటర్ విద్యా అధికారి అంజయ్య పాల్గొన్నారు.

# విద్యాలయంలో అసహ్యకర దృశ్యాలు...

## కార్యాలయ గదిలోనే ఉమ్మివేత!

## మహమ్మదాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల బాలుర విభాగంలో నిర్లక్ష్యం బహిర్గతం -- ఉపాధ్యాయులు, గ్రామస్తుల ఆగ్రహం

**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 25. అక్షర కలం :**



మహమ్మదాబాద్ మండల పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల బాలుర విభాగంలో వెలుగుచూసిన నిర్లక్ష్యం స్థానికులను కలచివేసింది. విద్యార్థులకు సంస్కారం, పరిశుభ్రత బోధించే విద్యాలయంలోనే అసహ్యకర పరిస్థితులు నెలకొనడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పాఠశాల కార్యాలయ గదిలో పాన్ పరాగ్ నమిలిన కొందరు అక్కడికక్కడే ఉమ్మివేయడంతో గది మూలలు, మెజాల అంచులు, నేలపై ఎర్రటి మరకలు కనిపిస్తున్నాయి. కిటికీలకు అద్దాలు లేకపోవడంతో గది లోపలికి ఎవరైనా సులభంగా ప్రవేశించే పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం గమనించిన ఉపాధ్యాయులు షాక్ ఉదయం విధులకు వచ్చిన ఉపాధ్యాయులు కార్యాలయ గదిలోని దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. విద్యాలయం పవిత్ర స్థలం అని, అక్కడే ఇలాంటి చర్యలు జరగడం బాధాకరమని మండిపడ్డారు. పరిశుభ్రత గురించి విద్యార్థులకు బోధించే స్థలంలోనే ఈ తరహా ఘటనలు చోటుచేసుకోవడం అనర్థమని పేర్కొన్నారు.

**భద్రతా లోపాలపై ప్రశ్నలు**

కిటికీలకు అద్దాలు లేకపోవడం, గదులకు బలమైన తాళాలు లేకపోవడం, రాత్రి పహారా లేకపోవడం వంటి అంశాలపై ఉపాధ్యాయులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. విద్యాసంస్థలో కనీస భద్రతా చర్యలు లేకపోతే ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్తుల ఆగ్రహం**

ఈ ఘటనపై గ్రామస్తులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ముందే ఇలాంటి దృశ్యాలు కనిపించడం సిగ్గుచేటని అభిప్రాయపడుతున్నారు. విద్యాసంస్థల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమవుతోందని విమర్శిస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కార్యాలయ గదిని పూర్తిగా శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, కిటికీలకు వెంటనే అద్దాలు అమర్చాలని, రాత్రి పహారా ఏర్పాటు చేయాలని సిబ్బంది, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు. విద్యాసంస్థ అంటే కేవలం బోధన స్థలం మాత్రమే కాదు... విలువల నిలయం కూడా. అలాంటి చోటే నిర్లక్ష్యం బహిర్గతం కావడం విచారకరం. అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ప్రతిష్ఠను కాపాడుతారా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

# జ్ఞానం -- సేవ -- సమాజాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం..వంగ రాజేశ్వర్ రెడ్డి



**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 25:**

సిద్దిపేట నియోజకవర్గంలో ని చిన్నకోడూర్ మండలం కస్తూరిపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు వంగ రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. గ్రామ యువకుడు పడిగె లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన పాఠశాలకు విచ్చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యకు ప్రతీకగా భావించే సరస్వతి అమ్మవారి విగ్రహ నిర్మాణం విద్యార్థుల్లో జ్ఞానాసక్తిని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు.విగ్రహ నిర్మాణం కోసం రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) విరాళంగా అందజేసి విద్యభివృద్ధికి తన వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి స్వామి, ఉప సర్పంచ్ జి.స్వామి, వార్డు సభ్యులు కందుకూరు సంతోష్, యువకులు పోచబోయిన శ్రీకాంత్, చరణ్,జూ సంతోష్, మనోజ్ గౌడ్,మహేందర్ రెడ్డి,నరేందర్,తిరుపతి తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, విద్యా ప్రోత్సాహం పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి కృషిని గ్రామస్తులు అభినందించారు.

# నిర్ణీత బస్ స్టాపుల వద్ద ఆర్టీసీ బస్సులను తప్పనిసరిగా ఆపాలి :

మిథాని బస్ డిపో మేనేజర్ విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. రంజీత్ కుమార్.

**హైదరాబాద్ : ఫిబ్రవరి 25, ( అక్షర కలం న్యూస్ ):**

నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ మరియు ప్రొగ్రసివ్ యూత్ లీగ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మిదాని బస్ డిపో మేనేజర్ పి . విజయ్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్బంగా రంజీత్ కుమార్ మాట్లాడుతూ, బడంగ్‌పేట్ క్రాస్‌రోడ్స్ వద్ద ఉన్న బస్ షెల్టర్‌ను ప్రైవేట్ వాహనాల పార్కింగ్ స్థలంగా వినియోగించడం వల్ల ఆర్టీసి బస్సులు నిర్ణీత స్థలంలో ఆగడం లేదని, దీనివల్ల విద్యార్థులు, మహిళలు మరియు రోజువారీ ప్రయాణికులు ఎండ, వానల్లో రోడ్డుపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రయాణికుల భద్రతకు ప్రమాదకరంగా మారిందన్నారు. అలాగే గాంధీనగర్ పాలిటెక్నిక్ కాలేజ్ , గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వద్ద బస్సులు సక్రమంగా ఆగడం లేదన్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రయాణిస్తుండగా వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో కొత్త బస్ షెల్టర్ నిర్మాణం అత్యవసరమన్నారు. ఇక బాలాపూర్ ఎక్స్ రోడ్స్ వద్ద కూడా కాలేజ్ విద్యార్థులు మరియు స్థానికులు బస్సుల కోసం నిలుచునే పరిస్థితి ఉన్నప్పటికీ, అక్కడ సరైన షెల్టర్ లేదు. కాబట్టి బస్సులు అన్ని నిర్ణీత స్థలాల్లో తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని, బడంగ్‌పేట్, గాంధీనగర్ మరియు బాలాపూర్ ఎక్స్ రోడ్స్ ప్రాంతాల్లో తక్షణమే బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో -- నవ తెలంగాణ విద్యార్థి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్ణగంటి రంజిత్ కుమార్ తో పాటు ప్రొగ్రసివ్ యూత్ లీగ్ హైదరాబాద్ సిటీ సెక్రటరీ కొల్లూర్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారం ఉందని ఎవ్వరిని ఇబ్బంది పెట్టవద్దు..

ధర్మపురి ప్రజలకు నాయకులుగా కాదు.. సేవకులుగా పనిచేయాలి..

ధర్మపురి మున్సిపల్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ..

హాజరై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**హైదరాబాద్ : ఫిబ్రవరి 25,( అక్షర కలం న్యూస్ ):**

ప్రజలు ఇచ్చిన అధికారంతో ఎవ్వరిని ఇబ్బందులకు గురి చేయవద్దని మున్సిపల్ పాలకవర్గంలో ఎన్నికైన వారు నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేయాలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మున్సిపల్ నూతన పాలక వర్గానికి సూచించారు.ధర్మపురి మున్సిపల్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం బుధవారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు 15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ధర్మపురి ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి అన్నారు. 2009 నుంచి తనకు దినేష్ అండగా నిలిచారని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో మంచి చెడులకు తానే బాధ్యత వహిస్తానని మంత్రి తెలిపారు. తప్పకుండా అందరికి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.కౌన్సిల్ సభ్యులు సూచించిన సమస్యలతో పాటు ప్రజల సమస్యలు పరిష్కారం చూపించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా నిధులు విడుదల చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ధర్మపురి పట్టణంలో ని ప్రతి ఇంటికి తాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. పుష్కరాలకు వస్తున్న నేపథ్యంలో ధర్మపురి కి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అంగీకరించినట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ధర్మపురి ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారలమ్మ మొక్కు తీర్చుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

**అక్షర కలం / ఇల్లందు.**

ఆదివాసీల, బహుజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ కరుణ కటాక్షంతో తన అలుపెరుగని కృషి, పట్టుదలతో ఇల్లందు మున్సిపల్ అధికార పీఠాన్ని అవలీలగా కైవసం చేసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లక్ష్మి దంపతులు మేడారం సమ్మక్క సారలమ్మ వద్దకు బుధవారం తన 21 మంది మున్సిపల్ కౌన్సిలర్ దంపతులను వెంటబెట్టుకొని మేడారం వెళ్లి మొక్కు తీర్చుకొన్నారు. ఇల్లందు మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన రోజున మేడారం సమ్మక్క సారలమ్మ వద్దకు వెళ్లి ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు సమ్మక-సారలమ్మ కరుణ కటాక్షం అంది ఇవ్వాలని కోరుతూ దర్శనం చేసుకున్నారు. కోరిన కోరిక తీరడంతో కాంగ్రెస్ పార్టీ అబ్ సెల్యూట్ మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో ఇల్లందు మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను, కౌన్సిలర్లను ప్రమాణస్వీకారం చేయించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానంచే, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే మన్ననలు పొందినారు. ఇల్లందు కాంగ్రెస్ పార్టీ లో ఎలాంటి అంతర్గత సమస్యలు , రెబల్స్ బెడద లేకుండా , క్రమశిక్షణతో, సెలెక్ట్ చేసి 24 వార్డులలో 19మంది కౌన్సిలర్లను మంచి మెజార్టీతో గెలిపించి ఇల్లందు మునిసిపల్ అధికార పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో గల సుమారు 130 సర్పంచ్ స్థానాలలో తను చెప్పిన మాదిరిగా 100కు పైబడి సర్పంచ్ స్థానాలను గెలుచుకొని నియోజకవర్గ ప్రజలలో తనకున్న అభిమానం చెక్కుచెదరలేదని శాసనసభ్యులు కోరం కనకన్న నిరూపించుకున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో పట్టణంలోని 24 వార్డులలో 19 వార్డులను గెలుచుకోవడమే కాకుండా మరో రెండు ఇండిపెండెంట్లు సైతం గెలిచిన రోజే కాంగ్రెస్ పార్టీలో చేరడం కోరం కనకన్న పై ఉన్న అభిమానానికి తార్కానంగా చెప్పవచ్చు. ఇక రాబోయే మరో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలలో కోరం కనకయ్య నాయకత్వంలో తను ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సునాశయంగా గెలిచి ఇల్లందు ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంటారనే విషయంలో మరో మాట ఉండదని పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.



# పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి: కోస్గి సిఐ సైదులు




(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,25)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా కోస్గి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రజ్ఞ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సిఐ సైదులు మాట్లాడుతూ.... పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసరంగా గుంపులుగా చేరకూడదని, పరీక్షల సమయంలో కేంద్రాల వద్దకు సంబంధం లేని వ్యక్తులు రాకూడదని హెచ్చరించారు. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పోలీసులు ప్రతి ఒక్కరి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రం లోనికి సెల్ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఖమ్మం పర్యటనను జయప్రదం చేయాల్సిందిగా పిలుపు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నేడు గురువారం (26వతేదీ) ఖమ్మం పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెలుగుమట్లలో తమ గూడు కోల్పోయి నిరాశ్రయులైన బడుగు జీవులను పరామర్శించి, ఓదార్చేందుకు గురువారం 11గంటలకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గారు ఖమ్మం చేరుకుంటారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై వెలుగుమట్ల బాధితులకు మనోధైర్యాన్ని ఇవ్వాల్సిందిగా, కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరారు.

# ఫిబ్రవరి 27న దిశ సమావేశం నిర్వహణ ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఫిబ్రవరి 27న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతే జీవ భద్రత

**మద్యం డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల కఠిన హెచ్చరిక -- అవగాహన కార్యక్రమం**

మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 25. అక్షర కలం : మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులు, మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రమాదాల తీవ్రతను వివరించారు. రోడ్డు ప్రమాదాలపై దృశ్యాలను ప్రదర్శిస్తూ, ఒక్క క్షణ నిర్లక్ష్యం ఎలా ప్రాణాంతకమవుతుందో స్పష్టంగా చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం అంటే ప్రాణాలతో ఆటలాడడమే. మద్యం సేవించినప్పుడు నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతుంది. ప్రమాదాలు తప్పవు" అని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్‌లు అలంకారాలు కాదని, అవి ప్రాణరక్షణ కవచాలని స్పష్టం చేశారు. అధిక వేగం ప్రాణాలకు ముప్పని, వేగ నియంత్రణ ప్రతి డ్రైవర్ బాధ్యత అని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, ట్రాఫిక్ సంకేతాలు, రోడ్డు గుర్తులు ప్రజల భద్రత కోసమే రూపొందించబడ్డాయని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత కుటుంబాలు పడే



మానసిక, ఆర్థిక కష్టాలను గుర్తు చేస్తూ, "కుటుంబం మనపై ఆధారపడి ఉందనే బాధ్యతతో వాహనం నడపాలి" అని హితవు పలికారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సహకారం అవసరమని పేర్కొన్నారు. "సురక్షిత ప్రయాణం -- కుటుంబ సంతోషం" అనే సందేశాన్ని అందరికీ చేర్చాలని అధికారులు పిలుపునిచ్చారు. చివరగా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# మీ భద్రతే మా లక్ష్యం : పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




మీ భద్రత మా లక్ష్యం మని,భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రెండోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్0 కమిషనర్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక0 సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం,0 మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను0 కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు. "సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి0 అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు,0 కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు, ఎస్సై లు పాల్గొన్నారు.

# గండీడ్‌లో వార్డు సభ్యులకు దిశానిర్దేశం

**ఓరియెంటేషన్ శిక్షణకు హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

గండీడ్. ఫిబ్రవరి 25. అక్షర కలం :




గండీడ్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. గ్రామాల పురోగతికి స్థానిక పాలకవర్గం సమర్థవంతమైన పాలన అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరుగుతాయని, గ్రామం ఒక చిన్న పరిపాలనా విభాగం కాబట్టి రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా గ్రామ ప్రజలందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా పేదలు, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఈ శిక్షణ ద్వారా గ్రామపంచాయతీ చట్టాలు, పరిపాలనా విధానాలపై స్పష్టత సాధించాలని సూచించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ఒక బృందంగా పనిచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చట్టబద్ధంగా తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని, చట్టవిరుద్ధ నిర్ణయాలు తీసుకోరాదని హెచ్చరించారు. చట్టవ్యతిరేక చర్యలు చేపడితే ప్రభుత్వం వార్డు సభ్యులు లేదా సర్పంచులను పదవి నుంచి తొలగించే అధికారం కలిగి ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, రహదారులు, ఇందిరమ్మ ఇళ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గ్రామ నిధుల ఆదాయం--**

వ్యయాలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గ్రామ పాలకమండలి సభ్యులు సమష్టిగా కృషి చేసి తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల జ్యోతి

**హన్వాడ--కొత్తపేటలో గృహప్రవేశాలు ఘనంగా**

**"డబుల్ బెడ్రూం పేరుతో మోసం... ఇందిరమ్మ ఇళ్లతో నిజమైన సంక్షేమం" -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

హన్వాడ. ఫిబ్రవరి 25. అక్షర కలం : మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హన్వాడ మండలం హన్వాడ, కొత్తపేట గ్రామాల్లో పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మితమైన గృహాల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. "ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోంది. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని ఆయన అన్నారు. "ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికీ ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి. అదే స్ఫూర్తితో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం" అని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవం కల్పించడమే ఈ పథకం లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధరాం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్ ఇస్నత్ సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాములు, మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ హుసేన్, బొక్కి రాములు, శేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య, మల్లయ్య, రాజేష్, చెన్నప్ప వెంకటేష్, యేసుదాస్, మహబూబ్‌నగర్ కార్పొరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర వైద్య సేవలపై కఠిన తనిఖీ

**మండల కేంద్రంలో 108 వాహన పరిశీలన**

గండీడ్. ఫిబ్రవరి 25. అక్షర కలం :

మండల కేంద్రంలో బుధవారం అత్యవసర వైద్య సేవల పనితీరుపై అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆడిటర్ కిషోర్, ఉమ్మడి జిల్లా కార్యక్రమాల నిర్వహణ అధికారి రవి కలిసి 108 అత్యవసర వైద్య వాహనాన్ని సమగ్రంగా పరిశీలించారు. వాహనంలో ఉన్న ప్రాణరక్షక పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, గుండె స్పందన పరీక్షా యంత్రాలు, రక్తపోటు కొలిచే పరికరాలు, అత్యవసర మందుల నిల్వలను ఒక్కొక్కటిగా తనిఖీ చేసి సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్షణం ఆలస్యం ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదాలు, గుండెపోటు, గర్భిణీల అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో వెంటనే స్పందించి బాధితులను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. వాహనంలోని పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 వాహనాల ద్వారా ప్రజలకు వేగవంతమైన వైద్య సహాయం అందుతున్నదని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి దూర ప్రాంతాల వరకు ప్రతి పిలుపుకూ స్పందిస్తూ నిరంతర సేవలు



అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ అత్యవసర సమయాల్లో ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధికారి సి. ఉదయ్ కుమార్, అత్యవసర వైద్య సిబ్బంది శ్రీశైలం, వాహన నడిపేవారు అక్బర్ తదితరులు పాల్గొన్నారు. అత్యవసర వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు.

# ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ. వెంకటేష్ గౌడ్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,25)



ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై (ఎస్‌హెచ్ఓ)గా ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు మహబూబ్‌నగర్ విఆర్‌లో విధులు నిర్వహిస్తూ ఉండగా, బదిలీపై ధన్వాడకు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ధన్వాడ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై రాజశేఖర్ మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ, పోలీసులపై విశ్వాసం పెంపొందించే విధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... తనపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పోలీస్–ప్రజల మైత్రిని బలోపేతం చేస్తూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు: మరికల్ సిఐ భగవంత్ రెడ్డి




(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,25)

నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశంవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 'అరీవ్ ఆలివ్' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మరికల్ టౌన్‌లోనీ తిరుమల ఫంక్షన్ హాల్ లో సీఐ భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో మరికల్, నర్వ, ధన్వాడ ప్రాంతాలకు చెందిన ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్లకు చూపు సమస్యలు ఉన్నాయా లేదా అనే అంశంపై వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సూచనలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రికల్ ఎస్ఐ రాములు, నర్వ ఎస్ఐ రమేష్ పోలీసులు, డా . సునీల్, వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ;

## – జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టపూర్;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,25)

ధన్వాడ మండలం కిస్తాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టపూర్ పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టి కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా కె. సుహాసిని, జిల్లా విద్యాశాఖాధికారిగా (డిఈఒ) జె. కృష్ణవేణి, మండల విద్యాశాఖాధికారిగా (ఎం ఇఒ) జె. శివప్రసాద్,



ప్రధానోపాధ్యాయురాలిగా (జిహెచ్ఎం) పి. నందినిల పాత్రలను పోషించారు. అధికారుల బాధ్యతలు, విధులు గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడిపించారు. అసెంబ్లీ నిర్వహణ, తరగతుల బోధన, పాఠశాల పరిపాలన వంటి కార్యక్రమాలను విద్యార్థులే చేపట్టి తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ వేడుకలు పాఠశాల వాతావరణంలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపి విజయవంతంగా ముగిశాయి.

# 28న అటవీ శాఖ కార్యాలయం ముట్టడి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి. ఆలేం కోటి,

అక్షర కలం/ పినపాక:



పచ్చని వృక్షాలు,చెట్లను నాశనం చేసి,పట్టణప్రజలు, చూస్తుండగా,లారీలతో గ్రావెల్ మట్టి రాళ్ళుపోసి రోడ్డువేసిన పుడు రూల్స్ మర్చిపోయారా అని అటవీశాఖ అధికారులను ప్రశ్నించారు. అంబేద్కర్ సెంటర్లోని రేణుక అక్షర మహిళా మండలి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలేం కోటి,మహిళా మండలి అధ్యక్షురాలు పూనంసరోజ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి మాట్లాడుతూ,ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అడవిలో భారీ యంత్రాలతో రోడ్డును ఎలా నిర్మించారో చెప్పాలన్నారు. అడవిలో రోడ్డు ఉందని దొంగ పత్రాలు సృష్టించి బడా బాబులతో చేతులు కలిపి అక్రమంగా రోడ్డు నిర్మాణానికి అవకాశం కల్పించిన అవినీతి అధికారు లను వదిలిపెట్టే ప్రసక్తే లేద న్నారు.ఇసుక ర్యాంపుల కోసం అక్రమంగా నిర్మించిన రోడ్డు గురించి మణుగూరు పట్టణానికి చెందిన రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు భారీ ఎత్తున పత్రికా ముఖంగా ప్రకటనలు ఇవ్వడంతో,అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇసుక లారీల రవాణా జరగకుండా వెంటనే జలపా తాలకు రహదారి అని బోర్డు పెట్టడం జరిగిందని తెలిపారు. అదే అధికారులు,తిరిగి బడాబాబులతో చేతులు కలిపి ప్రశ్నించే గొంతుకలను మోసం చేస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.దట్టమైన అడవి నీ కూకటివేళ్లతో జేసిబి తో కూల్చేసి రోడ్డు నిర్మాణం చేసుకోమని అధికారులు ఎవరు అనుమతి ఇచ్చారు అని,పత్రాలు చూపించమని ఎఫ్ డి ఓ,ఎఫ్ ఆర్ఓ లను ఎన్నిసార్లు అడిగి నా మాటదాటవే స్తున్నారని అన్నారు.దేశంలో మానవ మనుగడ కోసం ప్రశాంత జీవనం కొనసా గాలంటే స్వచ్ఛమైన గాలి,తాగడానికి పరిశుభ్ర మైన మంచినీరు,ఈ రెండు ఉంటేనే మనిషి జీవిస్తాడు.అలాంటిది స్వచ్ఛమైన గాలిని,త్రాగడానికి మంచినీరు ప్రజలకు దొరకకుండా పచ్చనిచెట్లను నరికేసి భూగర్భ జలాలు అడుగంటి పోయేలా ఇసుక తవ్వకాలు చేస్తూ ఊరిని వల్ల కాదు చేయాలని చూస్తున్నారా అని "గంట" కొట్టి "వీర" ఆంజనేయునికి మొరపెట్టు కున్నా, రైజింగ్ కాంట్రాక్టర్లు అక్రమ ఇసుకదందా కొనసాగిస్తునే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెంత ఉన్న అడవినే కబ్జా చేసిన వారు,రేపు ఊర్లనే కబ్జా చేయరనే గ్యారెంటీ ఏముంది అని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఆదివాసీ సంఘాలను ఏకంచేసి ఈనెల 28 శనివారం రోజున ఎఫ్డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని తెలిపారు.ఈసందర్భంగా అటవీ అధికారుల ఆక్రమాలను మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు.సమావేశంలో మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షు రాలు పూనెం సరోజ,ఎండి షబానా,కోరి శ్యామల,కన్న పురం వసంత,దేరంగుల సుజాత,రెడ్డీబోయిన రేణుక, కన్నపురం శైలజ,లక్కీశెట్టి హేమలత పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

## గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్–1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# వట్టివాగు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి...

వట్టివాగు ప్రాజెక్టును సందర్శించిన రేగా కాంతారావు.



అక్షర కలం/ పినపాక:

రైతులకు ఉపయో గపడే వట్టి వాగు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు అన్నారు.బుధవారం కరకగూ డెం ఏజెన్సీ మండ లంలోని చొప్పాల గ్రామ పంచాయితి పరిధిలో గొడుగు బండ సమీపంలో రైతులు రెండు పంట పండించే విధంగా వట్టివాగు ప్రాజెక్టు గత ప్రభుత్వం రేగా కాంతారావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగింది.ఆ ప్రాజెక్టు పనులు ఏ విధంగా జరుగుతు న్నాయో రేగా కాంతారావు కార్యకర్తల తో కలిసి సంద ర్శించడం జరిగింది.ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని సూపర్వైజర్లకు సూచించా రు.ఈ కార్యక్రమంలో మండల నాయకు లు,పార్టీ ప్రజా ప్రతినిధులు,అను బంధ సంఘాలు నాయ కులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలుపాల్గొ న్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# 108 ఆదిశంకరా చార్యుల విగ్రహాల ఏర్పాటు కు శ్రీకారం చుట్టిన బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి గిరి మహారాజ్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జగద్గురు ఆదిశంకరాచార్యుల అద్వైత తత్వాన్ని నేటి తరానికి తెలిపేందుకు 108 విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ అన్నారు. సంగారెడ్డి లో మీడియాతో బుధవారం ఆయన మాట్లాడారు. మొదటి విగ్రహాన్ని బర్దిపూర్ లోని ఆశ్రమంలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జగద్గురు ఆదిశంకరాచార్యుల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో కూడా శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆయనతోనే సనాతన ధర్మం నేటికి ఉందని వివరించారు. సమావేశంలో 1008 మహామండలేశ్వర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్, రంజోల్ రాజయ్య స్వామి, స్థానిక ఆశ్రమ అధ్యక్షుడు మదుపతి వీరేశం, కార్యదర్శి బసవేశ్వర్ కోశాధికారి రాజేశ్వర్ పాల్గొన్నారు



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955